క్లుప్తంగా

అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం

రేగొండ: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ పునర్‌ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా రంగయ్యపల్లి గ్రామం ఎన్నిక కావడంతో పంచాయతీ కార్యదర్శి జీవితను శాలువాతో సన్మానించాడు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, బొజ్జం రవి, నిరంజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి సంకల్పయాత్ర

టేకుమట్ల: హిందూ రక్షణ కోసం ఉత్తరప్రదేశ్‌కు చెందిన హర్నామ్ ప్రసాద్ అనే యువకుడు ఉత్తరప్రదేశ్ నుంచి రామేశ్వరం వరకూ సంకల్పయాత్ర చేపట్టాడు. కాగా శుక్రవారం మండల కేంద్రానికి చేరుకోగా అతడిని 'సాక్షి' పలకరించగా వివరాలు వెల్లడించాడు. సనాతన ధర్మ సంకల్పయాత్రను మార్చి 27న ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభించానని, అప్పటి నుంచి పాదయాత్రగా వస్తున్నానని తెలిపాడు. తన ప్రయాణంలో హిందు ధర్మ పరిరక్షణ వారు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపాడు. మరో నెల రోజుల్లో రామేశ్వరం చేరుకుంటానని అన్నారు. కాగా శుక్రవారం సాయంత్రం మండలంలోని సుబ్బక్కపల్లిలోని నాంసాని రమేశ్ అతనికి ఆశ్రయం కల్పించాడు.

వాటర్ కూలర్ల బహూకరణ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానానికి వరంగల్‌కు చెందిన నిమ్మల అరుణ యుగేందర్ దంపతులు, హనుమకొండకు చెందిన గట్టు మహేష్ వేర్వేరుగా వాటర్ కూలర్లను శుక్రవారం బహూకరించారు. ఒక్కో వాటర్ కూలర్ విలువ రూ.40వేలు చొప్పున ఉంటుందని ఈఓ మహేష్ తెలిపారు.

ఒకరికి గాయాలు

కాటారం: ఎలాంటి సిగ్నల్స్ లేకుండా రోడ్డుపై ఆపిన లారీని ఢీకొని ద్విచక్ర వాహనదారుడు తీవ్రగాయాలైన సంఘటన కాటారం మండలం మేడిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. భూపాలపల్లికి చెందిన సమ్మయ్య రుద్రారం నుంచి బైక్‌పై వెళ్తున్నాడు. లారీ డ్రైవర్ రోడ్డుపై నిలపడంతో గమనించక ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ రాజుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాపురమ్య ఆధ్వర్యంలో వారి తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీని శుక్రవారం ప్రారంభించారు. నాయకులు జానీ, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్‌శర్మ, యూత్ నాయకులు నగేష్, శకీల్, హైదర్, అరుణ్ పాల్గొన్నారు.

కూలిన చెట్ల తొలగింపు

ఏటూరునాగారం: ఇటీవల వర్షాలకు రహదారి వెంట కూలిన చెట్లను తొలగించినట్లు అటవీశాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్న బోయినపల్లి 163 జాతీయ రహదారి వెంట పడిపోయి ఉన్న చెట్లను తొలగించి చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించారు.

రైతులకు పరిహారమందేనా?

- అకాల వర్షం, గాలిదుమారంతో దెబ్బతిన్న పంటలు
- తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు


నేలవాలిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు (ఫైల్)

రేగొండ: ఆరుగాలం శ్రమించారు.. అప్పులు చేసి సాగు చేశారు.. చివరి తడి కోసం అల్లాడిపోయి.. చివరికి అకాల వర్షంతో చేతికొచ్చిన పంటను కోల్పోయారు. రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో ఈ సంవత్సరం యాసంగిలో సుమారు ఏడు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేశారు. ఓ పక్క భూగర్భ జలాలు అడుగంటిపోతున్నా చివరి తడి కోసం పడరాని పాట్లు పడి పంటను పండించారు. ఎకరానికి సుమారు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు పెట్టుబడులు పెట్టారు. కంకి దశలో ఉన్న మొక్కజొన్న పంటను అకాల వర్షం తమను తీవ్రంగా నష్టపరిచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు సార్లు అకాల వర్షం, గాలిదుమారం రావడంతో నేల వాలిందని వాపోతున్నారు. రెండు మండలాల్లో సుమారు 500 ఎకరాల్లో పంటకు నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

రెండు ఎకరాలు నేలవాలింది



రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. దాదాపు రూ.70వేల పెట్టుబడి పెట్టాను. ఇటీవల వచ్చిన గాలిదుమారానికి పంట మొత్తం నేలవాలింది. కంకులు అయ్యాక చేతికందే సమయంలో అకాల వర్షం దెబ్బతీసింది. ఆరుగాలం శ్రమించినా పంట చేతికందకుండా పోయింది. అధికారులు పంట సర్వే చేసి పరిహారం చెల్లించాలి.

\- వన్నాల శివాజీ, రైతు

పరిహారం చెల్లించాలి



మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షం, గాలి దుమారానికి మొక్కజొన్న పంట పూర్తిగా నేలవాలింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలి.

\- రఘుసాల తిరుపతి, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హర్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మండలంలోని కొండంపేట గ్రామంలో పీఏసీఎస్ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీనుబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మొండయ్య

కాంగ్రెస్ నాయకులు అయిత రాజిరెడ్డి, కొండ రాజమ్మ, సవేందర్, మమత పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు

ములుగు రూరల్: అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల ముగింపు, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు, వక్ఫ్ చట్ట సవరణ–2025 జిల్లా సదస్సును శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బలరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాజ్‌పేయి అయోధ్యలో


మాట్లాడుతున్న మోహన్‌రావు

బాబ్రీ మసీదు పునాదులు తవ్వించి రామ జన్మభూమికి పునాదులు వేయించాడని తెలిపారు. ఽ ఈ కార్యక్రమంలో నాయకులు కల్యాణ్, శ్రీనివాస్, అజ్మీర కృష్ణవేణి, భాస్కర్‌రెడ్డి, జవహర్‌లాల్, సురేందర్, కృష్ణాకర్, రాజ్‌కుమార్, ఇమ్మడి రాకేష్, రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలిరావాలి

- బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు భిక్షపతి

రేగొండ: ఎల్కతుర్తిలో ఈ నెల 27 నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్


సమావేశంలో పాల్గొన్న నాయకులు

సామల పాపిరెడ్డి, నాయకులు గుర్రాల సుమన్‌రెడ్డి, గోగుల చంద్రశేఖర్ రెడ్డి, రమణారెడ్డి, శంకర్, లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, సృజన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేద రైతుల కోసమే 'భూభారతి'

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ: పేద రైతుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక, కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడేపాక రైతు వేదికలో శుక్రవారం భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణితో గత ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అనంతరం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అనంతరం మండలకేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి పనులను పరిశీలించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరికి మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్


రేగొండ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు, పక్కన కలెక్టర్ రాహుల్‌శర్మ

రాహుల్‌శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు అండగా ప్రభుత్వం ముందస్తుగానే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, తహసీల్దార్లు శ్వేత, వీరభద్రం, మండల ప్రత్యేక అధికారి సునీల్‌కుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ రాంప్రసాద్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సత్యనారాయణరావు ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

కాటారం: గర్భిణులు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అంగన్‌వాడీ టీచర్ వేమునూరి వెంకటలక్ష్మి అన్నారు. కాటారం మండలం గుండ్రాత్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారం, రక్తహీనత, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వెయ్యి రోజుల ప్రాముఖ్యత, హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించారు. పోషక ఆహారప దార్థాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ.. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాల్లో అనేక పోషకాలు ఉంటాయని వాటిని


గర్భిణులకు సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్, ఏఎన్‌ఎం

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం విజయ పాల్గొన్నారు.

ఆదివాసీలకు షాపులు కేటాయించాలి

మంగపేట: మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానంలో నిర్వహించే దుకాణాలు అన్నింటిని స్థానిక ఆదివాసీ గిరిజనులకు కేటాయించాలని పెసా కోఆర్డినేటర్ తాటి విజయ్‌బాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మారబోయిన గోవర్ధన్ కోరారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీమలపాటి మహేందర్‌జీకి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. పెసా నిబంధనల మేరకు 1/70, 1/59, ఆర్‌ఓఆర్, సీఎఫ్‌ఆర్ చట్టాల నిబంధనల ప్రకారం మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవాలయం వద్ద నిర్వహించే దుకాణాలు, షాపులను స్థానిక ఆదివాసీ గిరిజనులకు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తోలెం నర్సింహారావు, ఆనందరావు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మల్హర్: విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలో పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గాదెంపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గాదెంపల్లి గ్రామానికి చెందిన నల్లాల బుచ్చిరెడ్డి రోజు వారిగానే తన ఎద్దులను వ్యవసాయ క్షేత్రానికి మేతకు తీసుకెళ్లాడు. ఎద్దు మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభం ఎర్తు వైరు తాకడంతో షాక్‌గురై అక్కడిక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.65వేలు ఉంటుందని బాధితుడు వాపోయారు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరాడు.


మృతి చెందిన ఎద్దును చూపిస్తున్న రైతు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన అనుమ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి చదువుకున్న పదో తరగతి 2005–06 బ్యాచ్‌కి చెందిన మిత్రులు ఆ కుటుంబాన్ని పరామర్శించి చేయూతనందించారు. ఈమేరకు రూ.40వేల నగదును మృతుడి పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఉయ్యాల రమేశ్, కల్వచర్ల రాము, పాసిగంటి మహేందర్, ఏకు అశోక్, రాయిని శ్రీకాంత్, ఎండీ.సాజిత్, బాలకృష్ణ,


ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న మిత్రులు

రమేశ్, నాగబాబు, రాజు, తిరుపతి, క్రాంతి, రాంచందర్, రవీందర్, తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతోనే మలేరియా దూరం

- మండల వైద్యాధికారి మౌనిక

కాటారం: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే మలేరియా సోకకుండా నివారించుకోవచ్చని మండల వైద్యురాలు మౌనిక తెలిపారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ.. అపరిశుభ్రత కారణంగా దోమలు వ్యాప్తి చెంది మలేరియా సోకుతుందన్నారు. ప్రతీ శుక్రవారం, మంగళవారం డ్రై డేగా పాటించి ఇంటి పరిసరాలను శుభ్రపర్చుకోవాలని పేర్కొన్నారు. దోమకాటు నుంచి ప్రతి ఒక్కరూ రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యధికారి చిన్నపెల్లి యమున ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. కన్నాయిగూడెం: మలేరియా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక వైద్యుడు అభినవ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకోని మండల కేంద్రంలో డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ తీశారు. డాక్టర్ అన్మిషా, హెల్త్ ఎడికేటర్ సుజాత ఉన్నారు.



కాటారం: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు అందజేస్తున్న ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట: మండలంలోని దేవునిగుట్ట గొత్తికోయ గిరిజనులకు పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారికి సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమన్నారు. గూడెంలోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ఏటూరునాగారం: వేసవికాలంలో గొత్తికోయగిరిజనులు జాగ్రత్తలు పాటించాలని కొండాయి వైద్యాధికారి హెచ్ ప్రణీత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొత్తికోయగూడెంలో ప్రజలతో ఆయన మాట్లాడారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. గొత్తికొయ్యగూడెంలో ఉన్న గర్భిణులకు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమం సందర్భంగా దోమలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

టేకుమట్ల: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. మండలంలోని వెలిశాల నవచైతన్య ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామ్ మధు, డైరెక్టర్ కారుకూరి నారాయణ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై హాజరయ్యారు. పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు, ఓపెన్ హౌజ్, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీజుబాయి పబ్లిషర్ ట్రైనర్ రమ్యకృష్ణ, ఉపాధ్యాయులు రామ్మూర్తి, గీతారాణి, రాజేశ్వరీ, సుమలత, ప్రియాంక, నీతీష, మౌనిక, చైతన్య, స్వరూప, అనూష పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్సై

పహల్గాం మృతులకు ఘన నివాళి


చిట్యాల: మానవహారం చేపట్టిన హిందువులు


టేకుమట్ల: కొవ్వొత్తుల ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లి రూరల్: పహల్గాం ఉగ్రదాడి మృతుల ఆత్మకు శాంతి చేకూరాని కోరుతూ... చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొని మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యాటకులను చంపడం దుర్మార్గమైనా చర్య అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌పై పోరాటం చేయాల్సి ఉందన్నారు.

బంద్ సంపూర్ణం..

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బంద్ సంపూర్ణమైంది. జిల్లా కేంద్రంలోని వ్యాపార సముదాయాలు బందు పాటించాయి. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్, బీజేపీ నాయకులు శాంతి బైక్ ర్యాలీ నిర్వహించారు.

ముస్లింల ర్యాలీ..

పాకిస్తాన్ వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో ముస్లింలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.


భూపాలపల్లి రూరల్:ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు, నాయకులు

చిట్యాల: కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులతో పాటు హిందువులు కొవ్వొత్తులతో ర్యాలీ చేసి నివాళులర్పించారు. అనంతరం పాకిస్తాన్ జెండాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, నాయకులు గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, వెంకటేష్, వేణుసింగ్, కిష్టయ్య, పూర్ణచందర్ పాల్గొన్నారు.

టేకుమట్ల: కాశ్మీర్ పహల్గంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన పర్యాటకులకు సంతాపంగా శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గడ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ సంగి రవి, సంపత్‌రావు, దొంతుల శ్రీనివాస్, కత్తి సంపత్, వైనాల రవీందర్, వంగ నరేష్, యశ్వంత్, క్రాంతి, శ్రీకాంత్‌పాణి, విష్ణు, బండి రవి, దూబల రాజయ్య, కొయ్యల చిరంజీవి, బందెల రాజేందర్, చందు, తదితరులు పాల్గొన్నారు.